**కథ**

# అందం

**నిలువుటద్దం ముందు నిల్చుని, ఐదడుగుల ఆరంగుళాల తన నిలువెత్తు అందాన్ని ఆనందంగా చూసుకుంటోంది నిధి. జీన్స్‌ప్యాంటులో యెదక్రింది నుంచీ కాళ్ళవరకూ ఒకే సైజులో గొట్టంలా వుంది ఆమె బాడీ. ఆ పై పార్టు ఆ గొట్టంమీది బిరడాలా వుంది. హిప్స్, పొట్ట, తొడలు ఈ భాగాల్లో ఒక్క చెటాకు మాంసం అధికం అవుతున్నట్లు అనిపించినా నిధి పై ప్రాణాలు పైనే పోతాయి. అందుకే రోజుకు రెండు మూడుసార్లయినా అద్దంముందు నిల్చుని తన్ను తాను చెక్ చేసుకుంటూ వుంటుంది.**

ముందు జాగ్రత్త చర్యగా డైటింగ్, జాగింగ్ కాక అదనంగా జిమ్‌కు కూడా వెళ్తున్నది. తన ఫిజిక్ అంటే తనకు ఎంత ఇష్టమో అబ్బాయిల కళ్ళు తన నడుం కొలతల్ని, మెడవంపుల్నీ, హిప్పుల సైజుని అంచనాలు వేస్తున్నప్పుడూ, తన ఈడు అమ్మాయిల కళ్ళు ఈర్ష్యగా, కుళ్ళుగా, బాధగా తనను దిష్టిపెట్టేలా చూస్తున్నప్పుడూ నిధి గర్వం వింధ్యపర్వతమంత ఎత్తుకు ఎదిగిపోతుంది. అలాంటప్పుడు మనసు గాలిలో తేలిపోతూ వుంటుంది. కాళ్ళు నేలమీద నిలవవు-భూమికీ ఆకాశానికీ మధ్యలో వేళ్ళాడుతూన్నట్లు వుంటాయి.

పడుచువాళ్ళకు పిచ్చెక్కించే పర్సనాలిటీ ఒక్కటే కాదు పచ్చటి శరీరచ్ఛాయ, చెంపకు చారడేసి కళ్ళు, పాలుగారే చెక్కిళ్ళు, తీర్చిదిద్దినట్లున్న కనుబొమలు, సన్నగా పొడుగ్గా సాగినట్లుండే ముక్కు ఇవన్నీ ఆమె స్వంతమే. సౌందర్యరాశిలా వెలిగిపోయే ఆమె..అంతగా గర్వపడుతున్నదంటే పడదూ మరి. ఆమె స్థానంలో ఇంకెవరయినా వున్నా అచ్చం అలాంటి టెంపర్‌మెంట్ చూపించే వాళ్ళు అనటంలో ఎవరికీ ఏ డౌటూ వుండాల్సిన అవసరం లేదు.

అందాలపోటీలో మిస్ ఇండియా మిస్ అమెరికా వగైరాలు నడిచే క్యాట్‌వాక్ స్టయిల్లో వయ్యారాల నడక నడుస్తూ రోజులాగే ఆ రోజూ కాలేజీలో అడుగుపెట్టింది నిధి. ఆ తరువాత ఇక అంతే..మటాష్. అందరి కళ్ళూ ఆమె మీదనే..నోరూరించే చక్కని ఆ ఫిజిక్కూ, దానికి అంటుకునిపోయినట్లున్న మోడ్రన్ డ్రస్సూ, చిలిపికోర్కెలను రేకెత్తించే ఆ గ్లామరూ చూసీచూడగానే కుర్రకారంతా కళ్ళు తిరిగి పడిపోతారు. అన్ని అందాలు ఒక్కచోట కనిపించాక ఇక వాళ్ళ పాట్లు అన్నీఇన్నీ కావు. ఆనందం పట్టలేక ఈలలూ, ఆవేశం ఆపుకోలేక గంతులూ వేస్తారు. 'హాయ్, హలో, ఐలవ్ యూ' 'వాట్ ఎ బ్యూటీ' వంటి కామెంట్లూ, వయసు కూతలూ ఒక్క హోరున లేచి గాలిలో కలిసిపోతాయి. దాంతో నిధి వళ్ళు తనకు తెలియకుండానే మరింత వంపులు తిరిగి మరిన్ని వయ్యారాలు పోతుంది.

క్లాసురూమ్‌లోకి నడిచింది నిధి. ఆమె వెంటనే మగపిల్లలూ నడిచారు. నిధి ఎక్కడవుంటే యువలోకం అక్కడ వుంటుంది. నిధి ఎక్కడ వుంటే అక్కడ అల్లరి, హడావుడి, ప్రేమ, శృంగారభావాలూ వుంటాయి. స్టూడెంట్స్ ఆ సమయంలో ఎంత వళ్ళు మరిచిపోతారంటే తాము ఏ క్లాసుకెళుతున్నదీ, ఏ సబ్జెక్టు వింటున్నదీ, లెక్చరర్ ఎవరు అన్న స్పృహలేవీ వాళ్ళలో వుండవు. ఫస్టియర్, సెకండియర్, బయలాజికల్ సైన్సెస్, కంప్యూటర్ సైన్సెస్ అన్న భేదభావాలేమీ వుండవు. ఎవరు ఏ క్లాసుకయినా వెళతారు. ఏ సబ్జక్టయినా వింటారు. కాకుంటే అక్కడ నిధి వుండాలి. దటీజ్ ఇంపార్టెంట్.

నిధి వెళ్ళి సౌందర్య పక్కన కూర్చుంది. తను రోజూ అలాగే కూర్చుంటుంది. కావాలనే కాళ్ళు సీదా ఆ సీటు వైపు నడుస్తాయి. కారణం..ఇత్తడి పక్కన వున్నప్పుడు బంగారం మరింత కాంతివంతమవుతుంది. పందిరిదోస పక్కన వున్నప్పుడు ములక్కాడ పొడుగుదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే అలా కూర్చుంటుంది నిధి. చామనఛాయలో సామాన్యంగా ఉంటుంది సౌందర్య. ఆమెను చూసినప్పుడల్లా, ఆమెను ఆ పేరుతో ఎవరైనా పిలిచినప్పుడల్లా నిధికి ఆశ్చర్యం వేస్తుంది 'ఈ అమ్మాయి పేరెంట్స్ అసలు ఈ పేరెందుకు సెలక్ట్ చేసారా?' అని. సౌందర్యకీ తెలుసు. తన పేరు వ్యంగ్యార్థంలో 'సౌందర్య' అని వత్తిపలికేవాళ్ళూ, పేరు చెప్పగానే పడిపడి నవ్వే అవకాశం లేక పెదవి ముడిచి నవ్వేవాళ్ళూ కోకొల్లలు. అయినా తొణకదు, బెణకదు సౌందర్య.

అది తెలుగు క్లాసు. ఏ ఒక్కనాడూ పొరపాటున దారి తప్పి కూడా తెలుగు క్లాసులో అడుగు పెట్టదు నిధి. ఆరోజు మాత్రం తన వెంట ఎక్కడికయినా వస్తారా, రారా చూడటం కోసం కుర్రకారుకు ఓ చిన్న పరీక్ష పెడదామని అనిపించి అలా వచ్చింది. వచ్చినట్టు వచ్చారు. పడుతూ లేస్తూ, నెట్టుకుంటూ, గుంజుకుంటూ పోటీలు పడి మరీ వచ్చారు. అందులో తెలుగు విద్యార్థులు మాత్రమే కాదు హిందీవాళ్ళు, ఫ్రెంచి, రష్యన్ లాంగ్వేజ్ వాళ్ళు కూడా వున్నారు. అకస్మాత్తుగా అంతమంది పిల్లలకు తెలుగుపాఠం చెప్పే అవకాశం, అదృష్టం తనకు దొరికినందుకు ఆనందంతో తబ్బిబ్బయి ఆవేశంలో 'వీళ్ళు నావాళ్ళూ, పరాయివాళ్ళూ' అన్న స్పృహ కూడా కంటిమీద లేకుండా కంఠం మరికొంత పెంచి రాగయుక్తంగా పద్యం పాడటం మొదలుపెట్టారు తెలుగు ఉపాధ్యాయుడు. ఆ పద్యం ఒక్క ముక్క కూడా అర్థం కాలేదు నిధికి. క్లాసు మధ్యలో రావడంతో పాఠానికి తలెక్కడో తోకెక్కడో ఎంత ప్రయత్నించినా దొరకలేదు. కంచుమోగినట్లు మోగుతున్న తెలుగు పంతులుగారి కంఠం మాత్రం వద్దనుకున్నా చెవుల్లోపడి అందులో రోజుల తరబడి పేరుకుపోయిన తుప్పును వదిలిస్తోంది. ఉన్నట్టుండి నిధి చెవులు నిక్కబొడుచుకున్నాయి. మైండ్ ఎలర్ట్ అయింది.

''ముగ్ధమనోహరమైన ఆ ప్రబంధనాయిక అందం చూపరులను అప్రతిభులను చేసేదిగా వుంది. ఆమె కళ్ళు కలువరేకుల్లా వున్నాయి. తీర్చిదిద్దినట్లున్న కనుబొమలు మన్మధుని విల్లులా వున్నాయి. నాసిక సంపంగి పువ్వులా వుంది. పెదవులు పగడాల్లా వున్నాయి. నునులేత చెక్కిళ్ళకు అద్దుకున్న లత్తుక చెమటచే చెదిరి ఎత్తైన వక్షస్థలం మీదుగా ప్రవహించి పమిట అంచులగుండా కారుతూ ఆమె మనసులోని ప్రేమరసాన్ని వడకడుతున్నదా అన్నట్లుగా వుంది. ఉండీలేనట్లు కనిపించే ఆమె నెన్నడుము మదిలో కలిగిన ప్రేమోద్రేకం వల్ల చిరుగాలికి కదిలే లేత తీగలా అల్లాడిపోతోంది...''

ఘంటాపథంగా సాగిపోతోంది నాయిక వర్ణన.


అసలే పెద్దవయిన కళ్ళను మరింత విప్పుకుని

అలాగే వుండిపోయింది నిధి.

'తెలుగు క్లాసు ఇంత బాగుంటుందా?' అనుకుంది తొలిసారి.

'ఈ కాలం పిల్లలే బ్యూటీ కాన్షష్, ఫిజిక్ కాన్షస్ అనుకుంటున్నాను ఇన్నాళ్ళు. అయితే ఆ కాలంలో కూడా అందమైన అమ్మాయిలు, ఆ అందానికి అలంకరణలతో మెరుగులు పెట్టే బ్యూటీషియన్స్, ఎదుటనిల్చున్న వయ్యారిని ఇంతింత కళ్ళేసుకుని చూసే హీరోలు, ఏ ఒక్క పార్టుని వదిలిపెట్టకుండా వర్ణించే కవులూ వున్నారన్నమాట!' అనుకుంది నిధి ఆశ్చర్యంగా.

'ఏ కాలంలోనయినా అందం..అందమే. దానికున్న ఇంపార్టెన్స్ ఇంతా అంతా కాదు. పాపం అందంగాలేని వాళ్ళను చూస్తే నాకు జాలేస్తుంది. అందం లేకుంటే జీవితం ఏవుంది? అందం



లేని వాళ్ళ వంక ఎవరు చూస్తారు? వాళ్ళని ఎవరు ప్రేమిస్తారు? వాళ్ళని సినిమాలకు, షికార్లకు ఎవరు తీసుకెళ్తారు? ఈరోజుల్లో ఎంతమంది బోయ్‌ఫ్రెండ్స్ వుంటే అంత గొప్ప. వాళ్ళు మన చుట్టూ బెల్లం చుట్టూ ఈగల్లా మూగటం, హోటళ్ళకు, క్లబ్బులకు నేనంటే నేనని పోటీపడి తీసికెళ్ళటం, ఫోన్లు చేయడం, లవ్ లెటర్స్ రాయడం అందులోనే వుంది థ్రిల్. అందులోనే వుంది లైఫ్' అనుకుంటూ అప్రయత్నంగా సౌందర్యవంక తిరిగింది నిధి. కళ్ళు జాలిగా చూసాయి ఆమె వైపు.

★ ★ ★

అది ఒక పబ్లిక్ పార్క్.

లవర్స్ ఎక్కువగా వస్తుంటారు గనుక అది 'లవర్స్ పార్క్' అని కూడా పిలవబడుతుంది.

మెజారిటీని బట్టి పేర్లు అలా పడిపోతుంటాయి గానీ నిజానికి అక్కడికి ఆడుకోవటానికి పిల్లలూ వస్తుంటారు. ఊపిరాడని చిన్న అపార్ట్‌మెంట్ నుంచి కాస్త ఆటవిడుపుకోసం పెద్దలూ వస్తుంటారు. రోగాలూ, రొష్టులు, కుటుంబ సమస్యలు, మనోవ్యథలూ వీటి నుంచి కాస్త ప్రశాంత

డా.కొఠారి వాణీచలపతిరావు

తను కోరుకుంటూ అప్పుడప్పుడూ వృద్ధులూ వస్తుంటారు.

ఏ వయసు సమస్యలు ఆ వయసువి.

ఏ మనసు చికాకులు ఆ మనసువి.

''నిధీ. నువ్వు ఎంత అందంగా ఉంటావ్! చూసినకొద్దీ చూడబుద్ధి అవుతోంది'' అన్నాడు పవన్.

''నిజంగా!'' బోలెడు గర్వపడిపోతూ ఆశ్చర్యం నటించింది నిధి.


''నీ కళ్ళు కలువల్లా చాలా బాగుంటాయి''

''ఇంకా''

''నీ పెదవులయితే ఇక దొండపండ్లే. ముద్దు

## అన్షు ఆనందం

నంది అవార్డు పొందిన మన్మథుడు చిత్రంలో ఒక హీరోయిన్‌గా చేసిన అన్షు గుర్తుందా? ఇప్పుడామె రెండు విధాలైన ఆనందాలతో ఉబ్బితబ్బిబవుతోంది. ఒక వైపు తాను నటించిన తొలి చిత్రానికి అవార్డు రావడమైతే, రెండోది తమిళంలో మంచి ఛాన్స్ కొట్టేయడం. అసలు విషయానికొస్తే తమిళంలో ఇప్పుడో వెలుగు వెలుగుతున్న యువతరం హీరో ప్రశాంత్‌కి జోడీగా ఓ చిత్రంలో ఆమె నటించనుంది. ప్రశాంత్ తండ్రి, ఒకప్పటి నటుడు త్యాగరాజన్ ఈ చిత్రానికి నిర్మాత. ఈ ఛాన్స్‌తో అన్షు తమిళ రంగంలో కూడా తన సత్తా నిరూపించుకోవడానికి అవకాశం దొరికిందని సంతోషపడుతోంది.



పెట్టుకోవాలని అనిపిస్తుంది.''

''ఇంకా..''

''అద్దాల్లా నున్నగా మెరిసిపోయే ఆ చెక్కిళ్ళ మీద ఒక్కసారి సుతారంగా ముట్టుకోనా?''

''నో..నో''

''అంత అందమైన నడుము ఏం చేసుకుంటావ్? ఒక్కసారి నన్ను పిడికిట్లో బంధించనివ్వొచ్చుగా?''

''నో..నో''

''దేవుడే పిసినారి అంటే నువ్వు మరింత పిసినారివి''

''అదేంటి?''

''నిన్ను తయారుచేయటంలో ఎక్కడికక్కడ చాలా తక్కువ మెటీరియల్ వాడి నాజూకు బొమ్మగా తయారుచేసాడు ఆ బ్రహ్మ. ఆయన అలా చెయ్యబట్టే నన్ను నేను నిగ్రహించుకోలేక ఛస్తున్నాను. నీ అందాన్ని, అధరామృతాన్ని నీలోనే దాచుకుని పిసరంత కూడా రుచి చూడనివ్వనంటావు నువ్వు'' తమకంగా చూస్తూ అన్నాడు పవన్.

నిధి మాట్లాడలేదు. చిరునవ్వు నవ్వి ఊరుకుంది.

తన అందాన్ని ఎవరయినా అలా పొగడుతుంటే ఆమెకు చాలా నచ్చుతుంది. తనకోసం అలా పడిచచ్చేవాళ్ళు, తన సొగసుల భిక్షకోసం అలా ప్రాధేయపడేవాళ్ళు వుంటే అందులో ఆమెకు చాలా థ్రిల్ దొరుకుతుంది.

''ఐ లవ్ యూ నిధీ!'' అన్నాడు పవన్.

ఇంతకు ముందు ఈ మాటను చాలామంది చెప్పారు నిధికి.

''ఐ వాంట్ టు మ్యారీ యూ''

ఈ మాట కూడా చాలామంది చెప్పారు.

''నేనింతగా అడుగుతుంటే సమాధానం చెప్పవేంటి?''

సమాధానం చెప్పదు నిధి. చెపితే మజా ఏముంటుంది? అతనిలా తనూ 'ప్రేమించానని', 'పెళ్ళి ఇష్టమేనని' చెపితే కమిట్ అయిపోయినట్లు అవుతుంది. తన అందం మీద, యవ్వనం మీద అతనికి అధికారం ఇచ్చినట్లు అవుతుంది. తను కోరుకునేది అది కాదు. మగవాళ్ళు కుక్కల్లా తన వెంట బడాలి. తన సమక్షం కోసం, తన స్పర్శ కోసం, తనతో పొందుకోసం అర్రులు చాచాలి. వాళ్ళు తనకు ఎంత దగ్గరవాలని చూస్తే తను అంత దూరంగా..దూరంగా జరుగుతూ వాళ్ళను ఊరించాలి. వాళ్ళు పిచ్చివాళ్ళలయిపోయేలా చేయాలి. అందులో వుంది ఆనందం, అందులో వుంది థ్రిల్..డటీజ్ నిధి.

★ ★ ★

అష్టలక్ష్మి గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తోంది సౌందర్య. చేతులు జోడించి, ఈ లోకాన్ని మరిచి మనసుని అమ్మవారి మీద లగ్నం చేసి ఒక్కొక్క అడుగే వేస్తోంది.

మూడు ప్రదక్షిణల అనంతరం గంట కొట్టి గుడిలోకి ప్రవేశించింది. ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి ఆదిగాగల లక్ష్ముల దర్శనం చేసుకుని బయటికొచ్చింది. అప్పుడు గమనించింది. ఇందాకటి నుంచీ తన వెనకగా తనను అనుసరిస్తూ..తన అడుగులో అడుగువేస్తూ ఎవరో వస్తున్నట్లు. చటుక్కున తల తిప్పి చూసింది.

తన క్లాస్ మేట్ ప్రద్యుమ్న. ఆశ్చర్యపోయింది.

''మీరా? ఇందాకటి నుంచీ పలకరించలేదేంటి?'' అంది నవ్వుతూ.

''మీ ధ్యానం చూసి పలకరించడానికి భయపడ్డాను. ఇప్పుడు పలకరిస్తాను..హలో! గుడికొచ్చారా?''

''లేదు. గుడి ముందు కొబ్బరికాయలు అమ్ముకోటానికి వచ్చాను. ఇదా పలకరించటం అంటే?''

''అయితే మీరు నన్ను పలకరించండి..చూస్తాను''

''మీరు తరుచూ ఈ గుడికి వస్తుంటారా?''

''ఓహో..ఇలాగా..ఇది బాగుంది. రండి అలా కూర్చుని మాట్లాడుకుందాం''

''గుడికొచ్చేది కబుర్లు చెప్పుకోవటానికి కాదు.''

''పోనీ ఆ అమ్మవారి గురించే మాట్లాడుకుందాం..రండీ''

''అలా అయితే పరవాలేదు.''

ఇద్దరూ వెళ్ళి పాలరాతి నేల మీద కూర్చున్నారు. సౌందర్య.. ప్రద్యుమ్నకు కొబ్బరి ముక్క

ప్రసాదం పెట్టింది.

''మీరడిగిన ప్రశ్నకు ఇప్పుడు సమాధానం చెబుతానండీ. నేను ఈరోజే ఫస్టు టైమ్ ఈ గుడికి రావడం''

''ఇవాళ ఎందుకు రావాలని అనిపించింది?''

''మీరు ప్రతి శుక్రవారం ఈ గుడికి వస్తారని నాకు ఈరోజే తెలిసింది'' ఊహించని ఆ సమాధానానికి చటుక్కున తలెత్తి చూసింది సౌందర్య. ఆ చూపులకు హడలిపోయి కళ్ళల్లో కళ్ళు కలిపే ధైర్యం లేక నేలచూపులు చూసాడు ప్రద్యుమ్న.

''అమ్మవారి దర్శనం అయిందా?'' అనుమానంగా చూస్తూ అడిగింది సౌందర్య.

''అమ్మవారి దర్శనం గుడికి రాకపోయినా నాకు రోజూ అవుతూనే వుంటుందండీ. ఈరోజు స్పెషల్ దర్శనం చేసుకోవాలని ఇలా వచ్చాను'' ప్రద్యుమ్న మాటల్లో ఏదో ధ్వని, తెగింపు కనబడుతున్నాయి.

''ప్రద్యుమ్నగారూ..మీరు ఏదో నర్మగర్భంగా మాట్లాడుతున్నట్లు నాకనిపిస్తోంది. ఇది పవిత్ర దేవాలయం. ఇది ఒక పూజాస్థలం. అందుకే ఇక నేను వస్తాను'' అంటూ లేవబోయిన సౌందర్య చేతిని అసంకల్పితంగానే పట్టుకుని ఆపాడు ప్రద్యుమ్న.

''ప్లీజ్..కూర్చోండి. నేను మాట్లాడబోయేది ఒక పవిత్రమైన విషయం గురించే. అందుకే అమ్మవారి సన్నిధిని ఎంచుకున్నాను''

''ఏంటది?''

''అమ్మవారి పూజ అంత దైవకార్యంగా భావించి చెబుతున్నాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. 'ప్రేమ' అన్న పదం నా దృష్టిలో వేదమంత్రంతో సమానం. నన్ను అపార్థం చేసుకోకండి''

ప్రద్యుమ్నను మూడేళ్ళుగా క్లాస్‌మేట్‌గానే ఎరుగును సౌందర్య. అంతకుమించి తను ఒక్క మెట్టు ఎక్కువ ఎక్కలేదు. అతను ఎక్కగా చూడలేదు. 'మంచి స్టూడెంట్. ఎవరితోనూ అల్లరి చిల్లరి వేషాలు వేయగా ఎన్నడూ చూడలేదు అన్న అభిప్రాయం తప్ప మరో అభిప్రాయం ఎప్పుడూ లేదు. అలాంటిది ఈరోజు అకస్మాత్తుగా వచ్చి ఇలా అంటాడేమిటి?' అనుకుని అదే ప్రశ్న అతన్ని అడిగింది సౌందర్య.

''ఈ ప్రేమ ఈరోజు అకస్మాత్తుగా పుట్టింది కాదు. మొదట పరిచయం..ఆ తరువాత స్నేహభావం. అది ఉండీ ఉండీ నాలో నాకు తెలియకుండానే ప్రేమగా స్థిరపడిపోయింది''

''నాలో ఏం చూసి ప్రేమించారు? నేను అందగత్తెను అస్సలు కాదు''

''అది కళ్ళతో చూసేవాళ్ళకి. నేను మిమ్మల్ని మనసుతో చూస్తున్నాను రోజూ''

''ఏం కనిపించింది నాలో?''

''సౌందర్యం.''

''జీవితం అంటే సినిమా కాదు''

''సినిమాల్లో ఇందాక మీరు చెప్పిన ఆ మొదటి రకం ప్రేమే కనబడుతుంది. కనుక నేను జీవితాన్ని సినిమాలా చులకనగా చూడ్డం లేదన్నది స్పష్టం'' అన్నాడు ప్రద్యుమ్న.

''మీరు నేను ప్రేమిస్తున్నానని చెప్పగానే ఐసైపోయి, మీ అందానికి, మీ హాండ్సమ్ పర్సనాలిటీకి పడిపోయి మిమ్మల్ని అంగీకరిస్తానని మీరు అనుకుంటుంటే మాత్రం అది మీ భ్రమ'' అంది సౌందర్య.

''ఆ విషయం నాకు తెల్సు. అలా చేస్తే మీరు సౌందర్య ఎందుకు అవుతారు. అలా జరగదు కాబట్టే కదా అమ్మవారి సాక్షిగా మిమ్మల్ని ప్రేమభిక్ష వేడుకుంటున్నాను'' అన్నాడు ప్రద్యుమ్న ఆత్మగౌరవం ఉట్టిపడుతున్న ఆమె కళ్ళవంక మెచ్చుకోలుగా చూస్తూ.


''తెలుసుకున్నారు కదా. దటీజ్ సౌందర్య.''

''అది తెలుసునని చెప్పానుగా. నాకు తెలియంది నా పట్ల మీ మనసు''

''ప్రద్యుమ్నగారూ జీవిత భాగస్వామిని ఎన్నుకునే విషయంలో ఇంత తొందరపనికిరాదు. మీరు నిజంగా నన్ను ప్రేమిస్తుంటే..ఎంతకాలమైనా నాకోసం నిరీక్షించగలరు కదా. నాకూ మీరు నచ్చి..మీ మనసులో నా స్థానం నేను మెచ్చి, నా హృదయంలో..నేనూ మీకు అంత గొప్పస్థానం ఇవ్వగలనని అనిపించినప్పుడు, నా అంతట నేను మళ్ళీ ఈ దేవతా సన్నిధిలోనే మీకు ఆ విషయం

## దటీజ్ ఐస్!

జగమెరిగిన జవ్వని ఐశ్వర్యారాయ్ సినిమాలంటే అవి భారీ బడ్జెట్ సినిమాలై ఉంటాయి. అందులోనూ నిర్మాత, దర్శకులు కూడా అనుభవజ్ఞులై ఉంటారు. అయితే రమేష్ సిప్పీ మాత్రం తన కుమారుడి చేత ఓ సినిమా నిర్మించాలని సంకల్పించాడు. కుచ్ నా కహో చిత్రం నిర్మించిన సిప్పీ అమెరికాలో ఫిల్మ్ మేకింగ్‌లో డిగ్రీ చేసిన తన కొడుకు రోహన్‌తో ఐస్ హీరోయిన్‌గా ఓ భారీ బడ్జెట్ చిత్రం కోసం ప్లాన్ చేస్తున్నాట్ట. మిగిలిన తారాగణం ఇంకా నిర్ణయం కాకపోయినా ఐస్‌కి ఇష్టమైనవారే ఇందులో నటించనున్నారని తెలిసింది.



చెబుతాను. మరోసారి ఎప్పుడూ ఈ ప్రస్తావన తేకండి'' అని చకచకా ముందుకు వెళ్ళిపోయింది సౌందర్య. రాచఠీవితో అలా వెళ్ళిపోతున్న ఆమె వంక మరింత గౌరవభావంతో చూసాడు ప్రద్యుమ్న.

★ ★ ★

గోడమీద మూడు క్యాలండర్లు మారిపోయాయి.

పరువంలో వున్న వాళ్ళకు కాలం పరుగెత్తుతున్నట్లుగా అనిపిస్తుంది.

పొద్దువాలుతున్న ప్రాయంలో వున్నవాళ్ళకు కాలం మొద్దునడక నడుస్తున్నట్లుగా అనిపిస్తుంది. తరచుగా ఇలాగే అనిపిస్తూ వస్తున్నా ఒక్కోసారి పరిస్థితులను బట్టి ఇది తారుమారు అవటం కూడా జరుగుతూ వుంటుంది.

లైబ్రరీ నుంచి బయటికి వచ్చి టూ వీలర్ స్టార్ట్ చేసి ఇంటి ముఖం పట్టింది సౌందర్య.

అదే సమయంలో బ్యూటీ పార్లర్ నుండి బయటికి వచ్చి ఆటో కోసం ఎదురుచూస్తోంది నిధి.

మిత్రులిద్దరూ అనుకోకుండా కలుసుకున్నారు.

''హాయ్ నిధీ!'' అంది సౌందర్య ఆశ్చర్యం, ఆనందమూ కలగలసిన గొంతుతో.

''ఎవరు? సౌందర్యా?'' తనూ ఆశ్చర్యపోయింది నిధి.

మిత్రురాలి చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ-

''ఎన్నాళ్ళయింది నిధీ మనం కలిసి! రెండున్నర సంవత్సరాలు అనుకుంటా కదూ. మనం మూడు సంవత్సరాలు క్లాస్‌మేట్స్‌మే కాదు, బెంచ్ మేట్స్‌ం కూడా'' అంది సౌందర్య మనసులోని సంతోషమంతా మాటల్లోనూ, చేతి స్పర్శతోనూ వ్యక్తం చేస్తూ. నిధి మాత్రం ఆ ఆప్యాయతకు సమాధానం ఇవ్వటం కూడా మర్చిపోయి సౌందర్యను నఖశిఖ పర్యంతరం చూస్తున్నది. ఆమె దృష్టి ముందుగా మెడమీద పడింది. నల్లపూసల గొలుసును చూసి ''నీకు పెళ్ళయిందా?'' అని అడిగింది. ఆ అడిగిన తీరు 'నీకూ పెళ్ళయిందా?' అన్నట్లుగా వినిపించింది సౌందర్యకు.

''అయింది ఈమధ్యనే. నీ అడ్రసు తెలియక నీకు ఇన్విటేషన్ కూడా పంపించలేదు. అవునూ మా ఆయన ఎవరో నీకు తెలియదుకదూ..రాకూడదూ చూపిస్తాను. ఇక్కడికి దగ్గరే మా ఇల్లు'' సౌందర్యకు పెళ్ళయిందంటేనే ఆశ్చర్యంగా వుంది నిధికి. అందుకే 'అంతగొప్ప అదృష్టవంతుడెవరో చూసి తరించాల్సిందే' అని మనసులో అనుకుని 'పద' అని వెనకసీటు మీద కూర్చుంది. మూడంతస్తుల ఓ అపార్ట్‌మెంట్ ముందు ఆపింది సౌందర్య. ఫస్టుఫ్లోర్‌లో ఓ ఫ్లాట్ ముందు నిల్చొని బెల్ కొట్టింది. ఎవరో ఒక పెద్దావిడ వచ్చి తలుపు తీసింది ''మా అత్తగారు'' అని పరిచయం చేసింది. నిండుగా, పచ్చటి ముఖంతో కళకళలాడుతున్న ఆమెను చూసి 'ఈ అత్తగారు ఈ కోడల్ని ఎలా నచ్చింది?' అని అనుమానం వచ్చి ''మీది అరేంజ్డ్ మేరేజే కదూ?'' అని అడిగింది.

''కాదు లవ్ మ్యారేజ్'' అంటూ, ''ఏం చేస్తున్నారు లోపలా? మీకో ప్లజంట్ సర్ప్రయిజ్. మనింటికి ఎవరొచ్చారో చూడండి'' అంది సౌందర్య నిధికి సోఫా ఆఫర్ చేసి ఫ్యాను స్విచ్ వేస్తూ.

''ఎవరు?'' అంటూ బయటికొచ్చిన ఐదడుగుల పదకొండు అంగుళాల ఎత్తూ ఎత్తుకుతగ్గా లావు, పచ్చటి ముఖం మీద అందమైన మీస కట్టూ వున్న ఆ వ్యక్తిని చూసి ''ప్ర ప్ర..ప్రద్యుమ్న'' అంది నిధి నమ్మలేనట్లు.

''ఎవరు? నిధి? నిజమే? నా కళ్ళను నేను నమ్మలేకపోతున్నాను'' అన్నాడు ప్రద్యుమ్న.

''అందుకే సర్ప్రయిజ్ అన్నాను'' అంది సౌందర్య నవ్వుతూ.

''అది సరే నేనేనని తనకు నువ్వు చెప్పలేదా ముందు..అంతగా ఆశ్చర్యపోతోంది.''

''ఇద్దరికీ సర్ప్రయిజ్ ఇద్దామని!''

ఆ తరువాత వాళ్ళిద్దరి మాటలేమీ వినిపించలేదు నిధికి.

ఆమె మనసు ఆశ్చర్యం నుండి ఇంకా తేరుకోలేదు.

'ప్రద్యుమ్న...అంత అందగాడు సౌందర్యను పెళ్ళి అదే ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడా? ఇది ఎలా సాధ్యం? మిస్టర్ కాలేజ్‌గా పిలవబడే ప్రద్యుమ్న ఏం చూసి సౌందర్యను ప్రేమించాడు? అతనిచే ఆకర్షించబడాలని ఆరోజుల్లో తను ఎంతగా ప్రయత్నం చేసేది. కాలేజీ యువకులంతా తన వెంటబడేవారు. కానీ ఒక్క ప్రద్యుమ్న మాత్రం చూసీ చూడ.నట్లు,

## బిజీ రవీనా

**భారీ** తారాగణం ఉన్నప్పుడు అంచనాలు కూడా భారీగానే ఉంటాయి. కుల్‌భూషణ్‌గుప్తా నిర్మిస్తున్న 'విద్రోహ్ టు పోలీస్ ఫోర్స్ యాన్ ఇన్‌సైడ్ స్టోరీ' చిత్రం ఇప్పుడు చర్చనీయాంశం అయింది. ఈ చిత్రంలో అక్షయ్‌కుమార్‌కి జంటగా డేర్ అండ్ డేషింగ్ హీరోయిన్ రవీనా టాండన్ నటిస్తోంది. ఇటు బాలీవుడ్ సినిమాలతో అటు టీవీ సీరియల్స్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్న రవీనా ఇప్పుడు తన కెరీర్ గురించి అంతగా ఆలోచించడంలేదు. ఈ చిత్రం విజయం ఆమెకి మరిన్ని అవకాశాలు ఇచ్చినా ఇవ్వకపోయినా బుల్లితెరనే ఆమె ఎక్కువగా నమ్ముకుంటోంది. అమ్రీష్‌పురి, రాజ్‌బబ్బర్ ఈ చిత్రంలో మిగిలిన తారాగణం.



తనను పట్టించుకోనట్లు వుండేవాడు. కారణం ఏమిటో అప్పుడు తెలుసుకోవాలనిపించలేదు గానీ ఇప్పుడు తెలుసుకోవాలని అనిపిస్తోంది. తనలో లేనిది ఆమెలో ఉన్నది ఏమిటన్న ప్రశ్న తనను వేధి స్తోంది' అనుకుంది నిధి.

''మీ లవ్ గురించి కాలేజీలో ఎవరూ అనుకో లేదే?'' అంది నిధి.

''ఎవరూ ఏంటి..అసలు నేనే అనుకోలేదు. ఇదిగో ఈ మహానుభావుడు ఒక్కడే అనుకు న్నాడు మొదట. దేవదాసులా, మజ్నూలా నా వెంటబడి ప్రేమభిక్ష పెట్టమని ప్రాధేయప డితే..'పొన్లే పాపం' అని సవాలక్ష కండీషన్స్ పెట్టి వాటన్నిటికి ఒప్పుకుని 'రాముడు మంచి బాలుడు' అన్న స్టయిల్‌లో తన మంచితనాన్ని నిరూపించుకున్నాకే పెళ్ళికి ఒప్పుకున్నాను. జీవితం అన్న తరువాత ఎప్పుడైనా ఎవర్నో ఒకర్ని పెళ్ళి చేసుకోక తప్పదు. ఆ ఎవరో బదులు ఈ ప్రద్యుమ్న అయితే వచ్చిన నష్టం ఏమిటిలే అని ఆలోచించి ఓకే చెప్పేసాను'' అంది సౌందర్య.

''ఎంత నీ వెంటబడితే మాత్రం నన్ను మరీ అంత చులకన చేసి మాట్లాడాలా?'' అన్నాడు ప్రద్యుమ్న కోపం నటిస్తూ.

ఫక్కున నవ్వింది సౌందర్య.

''అయితే ప్రద్యుమ్నా దీనికంతటీ కారణం నువ్వేనన్నమాట. అంత గాఢంగా సౌందర్యను ప్రేమించావంటే నీకు ఆమెలో అంతగా నచ్చిన విష యమేమిటో చెప్పు'' అంది నిధి చాలా క్యాజువ ల్‌గా అడుగుతున్నట్లు.

''ఈ విషయం అచ్చం ఇలాగే ఆరోజు నేనూ అడిగాను'' అంది సౌందర్య.

''సమాధానం ఏం చెప్పానో అది కూడా చెప్పు'' అన్నాడు ప్రద్యుమ్న.

''సౌందర్యం అన్నాడు'' అంది సౌందర్య.

''సౌందర్యం అంటే..అంటే..అందమా?'' తట్టుకోలేని భావోద్వేగంలో అలా పైకే అనేసింది నిధి.

''అవును. ఆమె చూపుల్లో నాకు జ్ఞానసౌందర్యం కన్పిం చింది. ఆమె భావగర్భితమైన ముఖంలో నాకు మనసు సౌందర్యం కనిపించింది. ఆ నడక తీవిలో, ఆ మాట తీరులో వ్యక్తిత్వ సౌందర్యం కనిపించాయి. ధైర్యం, సాహసం, పట్టుదల, ఎన్ని ఒడుదుడుకులయినా తట్టుకో గల ఆత్మబలం, సమస్యలను ఛేదించుకుంటూ ముందుకు వెళ్ళగల ఓర్పు, నేర్పు, ఎదుటివా ళ్ళను అర్థం చేసుకుని ఆదరించ గల ఔదార్యం ఇవేగా నిధీ ఎవరి కైనా కావలసిన ఉత్తమ లక్షణాలు.

ఇవన్నీ ఒక చోట కుప్పపోసినట్లు ఒకమ్మా యిలో కనిపించటం వల్లనే నేను ఆ అమ్మాయిని భాగస్వామినిగా ఎంచుకున్నాను. ఆ అమ్మాయే ఈ సౌందర్య. ఇలాంటి ఆ అమ్మాయి నా జీవితాన్ని పంచుకోవటానికి వస్తే ఇక నా జీవితం సుఖంగా, సంతోషంగా, నిశ్చింతగా జరిగిపోతుందని అనిపిం చింది సౌందర్యను చూడగానే. ఇది ఒక్కరోజులో తీసుకున్న హఠాత్ నిర్ణయం కాదు. తొందరపాటు నిర్ణయం అంతకన్నా కాదు. మూడు సంవత్సరాలు సైలెంట్‌గా అబ్జర్వ్ చేసి అప్పుడు అనుకోకుండానే క్రమక్రమంగా ఆమె వ్యక్తిత్వానికి ఆకర్షితుడ్న య్యాను. ఆ ఆకర్షణ ఎంత దూరం పోయిం దంటే, 'ఈమె లేకుంటే ఇక నా బ్రతుకు వృథా' అన్నదాకా'' అని ఇంకా ఏమో చెప్పబోతుంటే మధ్యలో వారించింది సౌందర్య.

''ఇంక చాలు ఆపండి మహాశయా..నిధికి బోర్ కొట్టేదాకా 'కీ' ఇచ్చిన బొమ్మలా అలా మాట్లాడు తూనే వుంటారా''

''ఆయన మాటలకేంగానీ నీ గురించి చెప్పు నిధీ..ఇప్పుడు నువ్వు ఏం చేస్తున్నావ్? మ్యారేజ్ అయిందా? అయితే ఈ అందాలబొమ్మను చేప ట్టిన ఆ రాకుమారుడు ఎవరు?'' అంటూ ఆరా టంగా నిధిని ప్రశ్నించింది సౌందర్య.

''నో..నో..ఇంకా లేదు సౌందర్యా..నేను వచ్చి చాలా సేపయింది. మా మమ్మీ ఎదురుచూస్తూ వుంటుంది. ఈసారి కలిసినప్పుడు వివరంగా మాట్లాడుకుందాం. వస్తాను'' అంటూ అక్కడి నుంచి పారిపోయే ఉద్దేశంతో ఉన్నట్లు వెళ్ళటానికి లేచింది నిధి.

''ఓకే..నేను డ్రాప్ చేస్తాను'' అంటూ స్కూటర్ కీ తీయబోయిన సౌందర్యను వారించి ఎవరో తరుముతున్నట్లుగా హడావిడిగా వెళ్ళిపో యింది నిధి.

రోడ్డుమీద నడుస్తోందనేగానీ మనసు మనసులో లేదు.

ఆమె అందం, దానివల్ల వచ్చిన అహంకారం ప్రద్యుమ్న మాటలతో దూది పింజల్లా గాలిలో తేలిపోయాయి ఎప్పుడో. మనసు గాలి తీసిన బుడ గలా నీరసించి పోయింది. ఒక కొత్త ప్రపంచం నుంచి..ఇంతకుముందు తనెన్నడూ చూడని ఓ వింతలోకం నుంచి బయటికి వచ్చిన అనుభూతి కలిగింది నిధికి.

'ఈ కాలం ఆడపిల్లకు కావలసింది అందమైన కళ్ళు కాదు, ఆత్మవిశ్వాసాన్ని నింపుకున్న చూపులు కావాలి. వయ్యారాలు వలకబోసే కులు కుల నడకలు కాదు, స్వశక్తిని, మనోబలాన్ని చాటి చెప్పే బలమైన అడుగుల నడకలు కావాలి. పర్సనా లిటీ అంటే టేపుతో శరీరాన్ని అంకెల్లో కొలుచు కోవటం కాదు, మంచి ప్రవర్తనతో, లోకజ్ఞానంతో మనోవ్యక్తిత్వానికి మరింత వన్నెలు పెట్టుకో వడం..ఎంత బాగా చెప్పాడు ప్రద్యుమ్న' అను కుంది నిధి.

'పెళ్ళయిందా?' అని అడిగింది సౌందర్య తనను, ఎలా అవుతుంది? పవన్‌లాంటి వాళ్ళ జీవితంలో ఎందరో తారసపడినా కనీసం వాళ్ళ ప్రేమను పరీక్షించే ప్రయత్నం కూడా చేయలేదు తను. ఊరించి దూరంగా వుంచటంలోనే థ్రిల్ అని అనుకుంది.

చూస్తూ చూస్తుండగానే ముప్పయ్ ఏళ్ళొ చ్చాయి. తన వయసు వాళ్ళందరికీ పెళ్ళిళ్ళయిపో యాయి. ఇన్నేళ్ళు గడిచి, ఇంత వయసొచ్చినా ఇంకా అసలు తనకేం కావాలో తనకే తెలియని పరి స్థితిలో వుంది. అయస్కాంతంలా అందర్నీ ఆక ర్షించే పిచ్చిలో ప్రేమకు, పెళ్ళికి దూరంగా వుండి పోయింది. ప్రేమిస్తే ఆకర్షణ తరిగిపోతుందని భావించింది. ఆఖరుకు అమ్మ నాన్న తెచ్చిన సంబంధాలలో సైతం..పెళ్ళిచూపుల్లో పెళ్ళికొడు కును తన అందంతో పిచ్చివాడ్ని చేసి వూరించి ఆ తరువాత 'నో' చెప్పి అలా ఆటలాడుకుంది.

జీవితాన్ని సీరియస్‌గా కాక ఒక గేమ్‌గా భావిం చింది. అందం, వయసు క్షణికాలని తెలియకపో వడం వల్లనే వివాహబంధంతో ఓ తోడు, నీడను సమకూర్చుకోవాలన్న ఆలోచన రాలేదు అనుకుంది నిధి సాలోచనగా. అద్దంలా మారిన మన సులోకి ఒక్కసారి తొంగి చూస్తే అప్పుడు కనిపించింది నిధికి తన జీవి తంలోని వెలితి, భవిష్యత్తు పట్ల తన అంచనాలలోని లోటు. పెద్దలు సౌంద ర్యకు ఆ పేరు పెట్టడంలో వున్న దూరాలోచన కూడా అప్పుడు అవగా హనకు వచ్చింది నిధికి.

★

